నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
బుధవారం 18-9-2024 పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్



విజయనగరం బ్యూరో,సెప్టెంబరు 17, మేజర్‌న్యూస్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని గురజాడ కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మంగళవారం సందర్శించారు. గురజాడ కళాక్షేత్రం వద్ద విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన అనంతరం గ్రంథాలయ సంస్థ కార్యదర్శి లక్ష్మి ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని కలెక్టర్ మిగతా 2లో

# ప్రజల ఆశలపై 'పసుపు' నీళ్ళు

(ఎం.ఎస్.ఎన్.రాజు)
విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ :

ప్రజలు తమ ఆశలన్నీ టిడిపి ప్రజా ప్రతినిధుల పైనే పెట్టుకున్నారు. ముఖ్యంగా మేడం అదితి గజపతిరాజు పై కోటి ఆశలతో నగర ప్రజలు ఉన్నారు. అనుకున్న విధంగానే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించింది. ఎమ్మెల్యేగా అదితి గజపతిరాజు గెలుపొందారు. ఆ గెలుపు కూడా సామాన్యమైనది కాదు. అత్యధిక ఆదిత్యతో విజయం సాధించారు. తమ ఆశలు నెరవేరినట్లుగానే నగర ప్రజలు భావించారు. రోజులు వారాలయ్యాయి. వారాలు గడిచి మూడు నెలలు దాటింది. తీరా చూస్తే ప్రజలు ఆశించిన మార్పు మాత్రం జరగలేదు. ప్రజల ఆశలపై పసుపు నీళ్ళు చల్లినట్లు అయింది. ఇంతకీ విషయం ఏమిటంటే నగరం పరిధిలో ఎన్నికలకు ముందు అప్పటి ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కోట్ల రూపాయలు వెచ్చించారు. వాటిలో ప్రధానంగా అంబటి సత్రం కూడలి నుంచి కొత్తపేట నేల ట్యాంకు వరకు రహదారి విస్తరణ పని. అలాగే బాలాజీ హెూల్సేల్ మార్కెట్ నుంచి కలెక్టరేట్ కూడలి వరకు రోడ్డు విస్తరణ పని. అదేవిధంగా అలకానంద కాలనీలో ప్రధాన రహదారి పని. మరోవైపు నగరంలోని [illegible] ప్రాంతాలలో భారీ స్థాయిలో నీళ్ల ట్యాంకులను నిర్మించడానికి పనులు తలపెట్టారు. ఈ పనులన్నీ ప్రారంభించి వదిలేశారు. ఎందుకంటే ఎన్నికల నియమావళి అప్పటికే వచ్చేసింది. ఈ పనులన్నీ పూర్తయితే ఆయా ప్రాంత ప్రజలకి ఎంతో విసులుబాటు ఉంటుంది. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేడం గెలుస్తారని నగర ప్రజలు కోటి ఆశలు పెట్టుకున్నారు. ఈ పనులన్నీ చకచకా జరిగిపోతాయని తమ కష్టాలు తీరిపోతాయని భావించారు. తీరా చూస్తే రోజులు గడుస్తున్నాయి కానీ ఈ పనుల్లో ఎలాంటి కదలిక లేకుండా పోయింది. పాపం ప్రజలు కిమ్మనడం లేదు. అమ్మ జేజమ్మ నువ్వేనమ్మ అనుకున్న ప్రజలకి ఏమీ లేకుండా పోయింది. కనీసం ప్రజలకు అవసరమైన ఈ పనుల విషయంలో ఇప్పుడైనా స్పందించి ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు. దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పనుల విషయంలో చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరి స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

### ఎల్జీ పాలిమర్స్ బాధితులకు..
# ప్రభావిత కుటుంబాలకు అండగా ఉంటాం

**కంపెనీ ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన విశాఖ ఎంపీ శ్రీ భరత్ -రెండు దశల్లో రూ.120 కోట్లతో అదనపు పరిహారం చెల్లిస్తూ.. అభివృద్ధి పనులు చేపడతామన్న కంపెనీ ప్రతినిధి పాల్**





విశాఖపట్టణం, సెప్టెంబర్ 17,మేజర్ న్యూస్

ఎల్జీ పాలిమర్స్ బాధిత, ప్రభావిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని విశాఖపట్టణం పార్లమెంటు సభ్యుడు శ్రీ భరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు కంపెనీ ప్రతినిధులతో కలిసి సహాయక చర్యలు చేపడతామని వెల్లడించారు. పాలిమర్స్ కంపెనీ చుట్టుపక్కల ఉన్న ఏడు గ్రామాల ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, భవిష్యత్తులో వారికి ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2020వ సంవత్సరంలో జరిగిన దుర్ఘటన నేపథ్యాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎల్జీ పాలిమర్స్ కంపెనీ ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. దుర్ఘటన జరిగిన సమయంలో 12 కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసినప్పటికీ తర్వాత కాలంలో వారి ఆలనాపాలనా చూసిన నాథుడు కరువయ్యారని, ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో, కంపెనీ ప్రతినిధుల మానవీయతతో ఆ ప్రాంత ప్రజలకు సహాయం చేయనున్నామని తెలిపారు. కంపెనీ ప్రతినిధులు వెల్లడించినట్లుగా రెండు దశల్లో బాధిత కుటుంబీకులకు, ప్రభావిత కుటుంబాలకు ఆర్థిక చేయూత ఇస్తామని వివరించారు. నాటి దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, తీవ్ర అశ్వస్థతకు గురైన కుటుంబాలకు అన్ని విధాలుగా తోడుగా నిలుస్తామని ఎంపీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కంపెనీలో పని చేసిన ఉద్యోగుల సమస్యలను, ఆ ప్రాంత ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్తామని, ప్రాయోజిత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. యాజమాన్యం చెప్పిన ప్రకారం మొదటి దశలో రూ.60 కోట్లతో నష్ట పరిహారం చెల్లిస్తారని, మరొక రూ.60 కోట్లతో రెండో దశలో అభివృద్ధి పనులు చేపడతామని ఎంపీ వివరించారు.

**రెండు దశల్లో ఆర్థిక సాయం**
**ఎల్జీ కంపెనీ కార్పొరేట్ కమ్యునికేషన్స్ హెడ్ పాల్**

రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఎల్జీ పాలిమర్స్ బాధిత కుటుంబాలకు, పరిసర గ్రామాల ప్రజల సౌకర్యార్థం రెండు దశల్లో ఆర్థిక చేయూత అందిస్తామని ఎల్జీ పాలిమర్స్ కంపెనీ కార్పొరేట్ కమ్యునికేషన్స్ హెడ్ పాల్ తెలిపారు. మొదటి దశలో 600 మిలియన్ల(రూ.60 కోట్లు)తో నష్ట పరిహారం చెల్లిస్తామని, రెండో దశలో మరొక 600 మిలియన్లు వెచ్చించి పర్యావరణ హిత అభివృద్ధి పనులు చేపడతామని, పరిసర గ్రామాల ప్రజలకు కాలుష్య రహిత వాతావరణ ఉండేలా చర్యలు తీసుకుంటామని, అక్కడి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని వివరించారు.

**ఆ ప్రాంత ప్రజలకు మంచి జరిగేలా నిర్ణయం**
**ఎమ్మెల్యే గణబాబు**

కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటన చాలా విచారకరమైనదని, 12 మంది మృత్యువాత పడ్డారని, చాలా మంది అనారోగ్యం పాలయ్యారని స్థానిక ఎమ్మెల్యే గణబాబు విచారం వ్యక్తం చేశారు. ఆ సమయంలో బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందజేసినా వారిలో మిగతా 2లో

## మన దేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి

**శ్రీకాకుళం నుండి శ్రీకారం చుట్టాలి - కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు - ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే గొండు శంకర్**



శ్రీకాకుళం, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్:

మన భారతదేశాన్ని స్వచ్ఛత వైపు నడిపించాలి అందుకు శ్రీకాకుళం నుండే శ్రీకారం చుట్టాలన్నారు. "స్వచ్ఛ భారత్ దివస్" కార్యక్రమంలో స్వభావ స్వచ్ఛత సంస్కార్ స్వచ్ఛత అను నినాదంతో నిర్వహించడం జరుగుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ తో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు మాట్లాడుతూ ఈరోజు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు అని ఆయన అడుగుజాడలలో భారతదేశం అభివృద్ధి చెందుతుందని అభివృద్ధితోపాటు మిగతా 2లో

## జిల్లాలో స్వచ్ఛతాహి సేవలు ప్రారంభం

**దేశంలో మన్యం జిల్లా స్ఫూర్తిదాయకం కావాలి -జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆశాభావం**

పార్వతీపురం, సెప్టెంబర్ 17, మేజర్ న్యూస్

భారతదేశం స్వచ్ఛత వైపు అడుగులు వేస్తోందని, పార్వతిపురం మన్యం జిల్లా దేశానికి స్ఫూర్తిదాయకం అయ్యే విధంగా అధికారులు ప్రజలు సహకరించి ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం లిస్వచ్ఛతా హి సేవాలి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్టోబర్ 2 వరకు జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సంపూర్ణ స్వచ్ఛ గ్రామం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. చెత్త రహిత సమాజాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. స్వచ్ఛత కార్యకలాపాల స్ఫూర్తి స్వచ్ఛందత, శ్రమదాన్ లో భాగంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కంటోన్మెంట్ బోర్డులు, బీచ్‌లు, పర్యాటక ప్రదేశాలు, జంతు ప్రదర్శనశాలలు, మిగతా 2లో




## సహజ తాగునీటి వనరుల సంరక్షణకు పటిష్ట చర్యలు

**చెరువుల అభివృద్ధికి సంబంధించి వ్యయ అంచనాలను రూపొందించాలి -అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్టణం, సెప్టెంబర్ 17 మేజర్‌న్యూస్

జిల్లాలోని సహజ తాగునీటి వనరుల సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని, వాటికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలని, ఇటీవల చేపట్టిన సర్వేలో గుర్తించిన చెరువుల అభివృద్ధికి సంబంధించి వ్యయ అంచనాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివిధ విభాగాలను ఆదేశించారు. భవిష్యత్తులో మిగతా 2లో

### స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సహిస్తూ...
## నవంబర్ 24న విశాఖలో హ్యాక్ థాన్

**పోస్టర్ను ఆవిష్కరించిన ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి**



విశాఖపట్నం, సెప్టెంబర్ 17,మేజర్‌న్యూస్

సృజనాత్మక ఆవిష్కరణలను రూపొందించే స్టార్ట్ అప్ సంస్థలను ప్రోత్సాహించే ఉద్దేశ్యంతో నిర్వహించే 'హ్యాకథాన్' కార్యక్రమం నవంబర్ 24వ తేదీన ఆంధ్రాయూనివర్సిటీ వేదికగా జరుగుతుందని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి మిగతా 2లో

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హోర్డింగులు

**పంచాయతీలకు హోర్డింగులు గోల పట్టదా? -అనుమతులు నిల్, ఆదాయం ఫుల్**



అనకాపల్లి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్

అనకాపల్లి జిల్లాలో హోర్డింగులు గోల పంచాయతీలకు పట్టనట్టు కన్పిస్తుంది. పంచాయతీలలో ప్రధాన రహదారి పక్కన ఇళ్లు ఉంటే చాలు హోర్డింగులకు కొదవ లేదు. నచ్చినంత ఎత్తుకు హోర్డింగులు పెట్టేసుకోవచ్చు. ఎందుకంటే మామ్ముళ్ళు అందితే చాలు పంచాయతీకి ఆదాయం నష్టం వచ్చినా పర్వాలేదు అన్నచందంగా కార్యదర్శులు వ్యవహరిస్తున్నారు అని మిగతా 2లో

## బయట తెర..లోపల మాయ!

**అక్కయ్యపాలెంలో అక్రమ అంతస్తు**



విశాఖపట్నం,సెప్టెంబరు 17, మేజర్ న్యూస్:

బయట తెర కట్టేస్తే లోపలేం జరుగుతుందో ఎవరూ పట్టించుకోరు. జీవీఎంసీ 43వ వార్డు అక్కయ్యపాలెం మాదేటి గార్డెన్స్‌లో సరిగ్గా అదే జరుగుతోంది. ప్లాన్‌కు భిన్నంగా నిర్మాణదారు అక్రమంగా ఓ అంతస్తు లేపేస్తున్నా అధికారులు కళ్లు మూసుకున్నారు. ఎవరికి అందాల్సిన ముడుపులు వారికి అందిపోబట్టే అటువైపు ఎవరూ కన్నెత్తి చూడడం లేదని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. డోర్ నంబర్ 45-44-10/1లో జీప్లస్‌ఫోర్ అంటూ పనులు జరిపేస్తున్నారు. బయటకు మాత్రం ఏమీ తెలియకుండా తెరలు కట్టేస్తూ లోపల పనులు జరిపించేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగిపోతున్న ఈ నిర్మాణాలపై జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు.

### దూసి రైల్వే స్టేషనులో
## గాంధీ స్మారక చిహ్నం ఏర్పాటుకు ముందడుగు

**కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవ**



శ్రీకాకుళం, సెప్టెంబరు 17, మేజర్ న్యూస్:

దూసి రైల్వే స్టేషనులో మహాత్మా గాంధీ స్మారక చిహ్నం ఏర్పాటు, స్టేషను ను ఆనుకొని ఉన్న రెండెకరాల స్థలంలో మహాత్మా గాంధీ, క్విట్ ఇండియా ఉద్యమ స్మారక స్థలిగా అభివృద్ధి చేయాలని ఇంటాక్ శ్రీకాకుళం విభాగం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలను ఒక సమావేశంలో కేంద్ర మంత్రి, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకర్గ పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడుకి ఇంటాక్ సభ్యులు పొన్నాడ రవికుమార్ అందజేయగా, వెనువెంటనే ఆ ప్రతిపాదనలు పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలక్టర్ కు, వాల్తేరు రైల్వ్ డివిజన్ డి ఆర్ ఎం లకు మంత్రి సూచించారు.. దూసి రైల్వే స్టేషను ను మూడు నెలల కిందట ఇంటాక్ కన్వీనర్ నూక సన్యాసి రావు అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథ నాయుడు సభ్యులు కొమ్ము రమణ మూర్తి, పొన్నాడ రవికుమార్ లు దూసి రైల్వే స్టేషనును సందర్శించి ప్రతిపాదనలు చేసారు.

### జీవీఎంసీ జోన్-4లో రూ.20లక్షలిస్తే..
# మరో అంతస్తు లేపేయొచ్చు!



**38వ వార్డులో జీవీఎంసీ సిబ్బంది దందా -జీవీఎంసీ ఆదాయానికి గండి**



సూర్య
విశాఖపట్నం బుధవారం 18 సెప్టెంబర్ 2024

## క్రీడాకారులను అభినందించిన ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ

**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**




ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ఈదులవలస విద్యార్థులు పోలాకి మండలం మబగాంలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ మండల్ లెవెల్ మీట్ కం సెలక్షన్ లో తమ సత్తా చాటారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మంగళ వారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల, కళాశాలలో చదువు, వ్యాయామము, విద్యా విలువలను ఆదర్శవంతంగా బోధించడం జరుగుతుందని, విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధన ఉపాధ్యాయులుగా మా అందరికీ ఆత్మసంతృప్తి ఇస్తుందని, వ్యాయామంతో పాటు ఉద్యోగ కల్పనలో కూడా క్రీడలు ముందంజలో నడిపిస్తాయని చదువు క్రీడలను సమపాళ్లో ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలు. అండర్ 14 విభాగంలో.ఎం . దినేష్ 800 మీటర్ సెకండ్,కె . భరత్ 400 మీటర్ సెకండ్,డి . మణికంఠ 1600 మీటర్ సెకండ్, లాంగ్ జంప్ సెకండ్ ప్లేస్ జె . దీపక్ లాంగ్ జంప్, థర్డ్ ప్లేస్ కె . కుమారస్వామి డిస్కస్ త్రో సెకండ్ పి . ఝాన్సీ 800 మీటర్స్ ఫస్ట్ ప్లేస్,1600 మీటర్స్ ఫస్ట్ ప్లేస్,ఎం . తనుశ్రీ 1600 సెకండ్ ప్లేస్,800 మేటర్ సెకండ్ ప్లేస్ స్టార్ట్ పుట్ సెకండ్ ప్లేస్,పి . తేజేశ్వరి 800 మీటర్స్ ఫస్ట్ ప్లేస్,3000 మీటర్స్ ఫస్ట్ ప్లేస్ జి . యస స్వి 3000 మేటర్ తరుడు ప్లేస్ జి . యోగిత 4000 మీటర్స్ ఫస్ట్ ప్లేస్2000 మేటర్ ప్లేస్,కె . లిఖిత షార్ట్ పుట్ థర్డ్ ప్లేస్ సౌత్ జోన్ సెలక్షన్ శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో నిర్వహించడం జరిగింది. అండర్ 16 విభాగంలో డి. భాను ఫస్ట్ ఎంఈసి లాంగ్ జంప్ లో ఫస్ట్ ప్లేస్, 60 మీటర్ల థర్డ్ ప్లేస్ త్వరలో జరగబోయే సౌత్ జోన్ మీటిక్ ఎంపిక అవ్వడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపల్ శ్రీమతి పైడి ప్రవీణ వీరందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎం. నీలం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మజ్జి గౌరమ్మ తల్లికి మొక్కు చెల్లించిన ఎంపీ కలిశెట్టి

**– భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరున రాయగడ మజ్జి గౌరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన ఎంపీ కలిశెట్టి**

**రణస్థలం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



ఒరిస్సా రాష్ట్రం రాయగడ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మజ్జి గౌరమ్మ ఆలయాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకుని మొక్కులు చెల్లించారు. గడిచిన ఎన్నికలప్పుడు గౌరవ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా విజయం సాధించాలని కోరుతూ రాయగడ మజ్జి గౌరమ్మ తల్లి వారిని అప్పలనాయుడు మొక్కుకున్నారు. నారా చంద్రబాబునాయుడు నాలుగో దపా ముఖ్యమంత్రిగా ఎన్నికైన తర్వాత రాయగడ మజ్జి గౌరమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లిస్తానని ముడుపులు కట్టారు. దీని ప్రకారం మొక్కులు చెల్లించుకోవడం కోసం సోమవారం సాయంత్రం విజయనగరంలో వందే భారత్ ట్రైన్ లో బయలుదేరి కుటుంబ సమేతంగా రాయగడ మజ్జి గౌరమ్మ ఆలయానికి అప్పలనాయుడు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరంగా అగ్రగామిగా ఉండాలని, దేశంలోనే రాష్ట్రం ఉన్నత స్థానంలో ఆదర్శంగా నిలిచేందుకు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి శక్తి సామర్థ్యాలను ప్రసాదించే విధంగా మజ్జి గౌరమ్మ తల్లి ఆశీస్సులు ఇవ్వాలని అప్పలనాయుడు వేడుకున్నారు. చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు అందరి గోత్రనామాలతో మజ్జి గౌరమ్మ తల్లికి అర్చనలను నిర్వహించారు. అలాగే భారత ప్రధాని గౌరవ నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన పేరు మీద రాయగడ మజ్జి గౌరమ్మ ఆలయంలో అప్పలనాయుడు ప్రత్యేక పూజలను కూడా అక్కడి పురోహితుల సహకారంతో నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశము, రాష్ట్రము, ముఖ్యంగా విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం లోని ప్రజానీకం అందరూ సుభిక్షంగా ఉండాలని మజ్జి గౌరమ్మ వారిని వేడుకున్నారు.

## సిబిఎం స్కూల్ భూములను అమ్మిన, కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు

**: అఖిలభారత విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్**

**బొబ్బిలి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



బొబ్బిలి పట్టణం లో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగి ఉన్న సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల స్థలం సుమారు 1ఎకరం 20సెంట్లు భూమి ని సిబిఎం ట్రస్ట్ కాకినాడ వారు బొబ్బిలి లో ఉన్న వైస్సార్సీపీ ముఖ్య నాయుకుడి కి గుప్పు చప్పుడు కాకుండా తప్పుడు మార్గంలో 2023లో సుమారు 9 నెలలు క్రితం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో గుప్పుచప్పుడు లేకుండ డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో రిజిస్ట్రేషన్ చేయడం అన్యాయం. ఇలా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం అఖిల భారత విద్యార్థి యువజన సంఘాలుగా ఖండిస్తున్నామని తెలిపారు. సిబిఎం స్కూలు ను అమ్మిన వారి పైన కొనుగోలు చేసిన వారి పైన తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి. శ్రవణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై పట్టణంలో ఉన్న యాదవ వీధి జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వి. శ్రావణ్ లు మాట్లాడుతూ పట్టణ నడిబొడ్డున ఉండి ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచిన సీబీఎం స్కూల్ ఎవ్వరికీ తెలియకుండా చీపురుపల్లిలో రిజిస్ట్రేషన్ చేయడంలో అధికారుల పాత్ర ఉందని. సిబిఎం స్కూల్ టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలు, దీనిని గజలలోకి మర్చి రిజిస్ట్రేషన్ చేయటం లో బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్, అప్పటి బొబ్బిలి తహసీల్దార్, బొబ్బిలి ఆర్డీవో ,చీపురుపల్లి సబ్ రిజిస్ట్రార్ యొక్క హస్తం ఉన్నదని అన్నారు. బొబ్బిలి సిబిఎం చర్చి కి సంస్థకు సంబందించి కొన్ని వేల మంది ఉన్నప్పటికీ ఎవరి కి ఏరకమైన ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా సిబిఎం సంస్థ వారు రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయటం సుమారు 100 కోట్లు విలువ చేసే సిబిఎం స్కూల్ భూముల ను కోమటిపల్లి లో ఉన్న పనికి రాని విలువ లేని భూములుతో బాధలయింపు చేసాము. కొనుగోలు చేయలేదు అని పత్రిక ముఖముగా తూముల భాస్కరరావు చెప్పటం హాస్యస్పదంగా ఉందన్నారు . పేద విద్యార్థులకు విద్యను అందించే ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను కారు చౌకగా కొనుగోలు చేయటం చట్టరీత్యా నేరం. కావున తక్షణమే ప్రభుత్వం స్పందించి సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేసి సిబిఎం స్కూలును కాపాడుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్. ఏఐఎస్ఎఫ్ నాయకులు బి తులసి. ఎం అరుణ్ కుమార్. పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నులి పరుగుల దినోత్సవము పాల్గొన్న ఎమ్మెల్యే

**లక్కవరపుకోట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



ప్రపంచ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమము ఎల్ కోట పీ ఎచ్ సి వైద్యులు ఆధ్వర్యము లో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు మంగళవారం ఎల్.కోట మండలం ఎల్.కోట మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే 1–19 సవంత్సరాల బాల బాలికలు అందరకు నులిపురుగు నివారణ మాత్రలు(ఆల్బెండజోల్) అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో రక్త హీనత కలిగించే ఈ నులు లుపురుగుల వలన పిల్లలు ఇమ్యూనిటీ పవర్ లేక రోగాల బారిన పడటం జరుగుతుంది అని వైద్యులు చెబుతున్నారని అందుకే ప్రభుత్వము ఈ మాత్రలు పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టింది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల మాజీ జెడ్పిటీసీ కరెడ్ల ఈశ్వరరావు మరియు తెలుగుదేశం జనసేన బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎచ్ ఎం వేణుగోపాల్ ఎం ఈ ఓ సి ఎచ్ కూర్మారావు శ్రీనివాసరావు వుపాధ్యాయులు డాక్టర్ అనిల్ అనిల్ కుమార్ ఎంపీడీఓ రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలు స్వచ్ఛతగా ఉండాలి

**సీతంపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ రెండు వరకు గ్రామాల్లో పరిశుభ్రత మరియు ఆరోగ్యవంతమైన గ్రామాల కోసం పలు కార్యక్రమాలు జరుగుతాయి. స్వభావం స్వచ్ఛత మరియు సంస్కారం స్వచ్ఛత గా ఉండాలని, ఈ సంవత్సరం ఎస్ బి ఎం, స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. సీతంపేట మెయిన్ రోడ్ లో కూడలి వద్ద మానవహారం నిర్వహించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ నారాయణ ఏ ఎం ఓ కోటి బాబు గారు, జి సి డి ఓ గారు ఎంఈఓ.. ఆనంద , ఈవో పీ ఆర్ అండ్ ఆర్డి సత్యం , సీతంపేట సుదర్శన్ రావు పెదరామ దేవనాపురం పెద్దూరు సచివాలయాల నుంచి పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగిందిజి టి డబ్ల్యూ గర్ల్స్ మరియు బాయ్స్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు



**బొబ్బిలి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**

బొబ్బిలి మండలం మెట్టవలస గ్రామ సర్పంచ్ పువ్వల మాధవ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పెద్దలు టీడీపీ కార్యకర్తలు మరియు ప్రజలు కలిసి తమవంతుగా రూ70,000/-, పెంట గ్రామ టీడీపీ పెద్దలు మాజీ సర్పంచ్ బేతనపల్లి రమణ మూర్తి కార్యకర్తలు కలిసి తమవంతుగా 42,100, తెర్లాం మండలం, అప్పలమ్మపేట గ్రామ టీడీపీ పెద్దలు మరియు కార్యకర్తలు కలిసి తమవంతుగా రూ20,100/- ?బాడంగి మండలం, పెద్దపల్లిలి గ్రామ సర్పంచ్ ఆవు సత్యనారాయణ తమవంతుగా రూ20,000/- లను విజయవాడ వరద బాధితుల సహాయార్థం" ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేసారు.

## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**–ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**

స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయనిఅన్నారు. మహాత్మ గాంధీ విగ్రహం వద్ద పూలమాలు వేశి నివాళులు అర్పించి, గాంధీ ఆశయాలను కొనసాగిద్దం అనే నినాదంతో ప్రతిజ్ఞ చేశి,మొక్కలు నాటి అనంతరం విద్యార్థులు మరియు అధికారులు,నాయకులు తో ఏర్పాటు చేసిన స్వచ్ఛత ర్యాలీలో పాల్గొని గ్రామ పంచాయితీ నుండి స్థానిక కాలేజీ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**పార్వతీపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**




విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరు కార్యాల య సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక కార్యక్ర మంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ`పు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా పేరుగాంచిన విశ్వకర్మ ద్వారకానగరి వంటి నగరాలు నిర్మించినట్లుగా పురాణాలు తెలియజేస్తున్నాయని, అటువంటి మహనీ యుని స్మరించుకొని పూజించుకోవడం మన అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. కేశవనాయుడు, కలెక్టరు కార్యాలయ పరిపాలనా ధికారి ఎం.సావిత్రి,సూపరింటెండెంటు శ్రీరామ్మూర్తి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

**బాడంగి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



ఎమ్మెల్యే బేబీ నాయన చేతికు మంగళవారం టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తెంటు రవి బాబు అధ్యక్షతన మండలంలోని పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ఆవు సత్యనారాయణ మరియు కార్యకర్తలు కలిసి తమవంతుగా ఇరవై వేల రూపాయలు పిన్నవలస గ్రామం తరుపున వైఎస్ ఎం పి పి సింగిరెడ్డి భాస్కరరావు తమవంతుగా పది వేల రూపాయలు అచ్చియ్యపేట గ్రామ వాస్తవ్యులు టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సత్యం గ్రామం మరియు తమతమవంతుగా పది వేల రూపాయలు విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) గారుకి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో సోమవారం అందజేసారు.

## జిల్లా రవాణా అధికారిగా దుర్గా ప్రసాద్

**పార్వతీపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



జిల్లా రవాణా అధికారిగా టీ దుర్గాప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రవాణా వ్యవస్థ చక్కగా నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇసుక రవాణాకు వాహనాలను నమోదు చేయాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా రానున్న ధాన్యం సేకరణ సమయంలోను వాహనాల అవసరాన్ని ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన జిల్లా విజిలెన్స్ ఎస్పి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఐపిఎస్ గారుని జిల్లా విజిలెన్స్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన బర్ల ప్రసాద్ గారు మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాని అందజేశారు. అనంతరం పలు ముఖ్యమైన అంశాలపై ఇరువురు మాట్లాడుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభదాయకం

**ఆమదాలవలస, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**




ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రైతులు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగబడులు సాధించవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి తెలిపారు. ఆముదాలవలస పట్టణం కృషి విజ్ఞాన కేంద్రంలో లో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవుడు ఆరోగ్యవంతంగా జీవించేందుకు ప్రకృతి వ్యవసాయ సాగులో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. ఈ విధానంపై రైతుల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రైతులందరూ సంఘటితం అయ్యి వాళ్ళ ఉత్పత్తులను అమ్మగలిగితే అధిక నికర ఆదాయాలను పొందవచ్చునని వివరించారు. దీనిలో ప్రకృతి వ్యవసాయం మీద రైతులకు వివిధ రకాల కషాయాల తయారీ గురించి డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ వివరించారు. జీవామృతాల తయారీ,వాటి ఉపయోగం, వినియోగం గురించి రైతులకి అవగాహన కల్పించారు. ప్రస్తుత వ్యవసాయంలో ముఖ్యంగా వరి వేసిన రైతు చేపట్టవలసిన చీడపీడల యాజమాన్యం వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ నేలవేణి, డాక్టర్ అనూష, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ హరి కుమార్, ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు, రైతులు పాల్గొన్నారు.

## బాడంగిలో స్వచ్ఛతా హి సేవాకార్యక్రమాలు




**బాడంగి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**

ండలంలోని 25 పంచాయతీల్లో ఈనెల 17వ తేదీ నుండి వచ్చేనెల 1వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆంజనేయులు అన్నారు మంగళవారం బాడంగి లో జెడ్పీటీసీ రామారావు సర్పంచ్ కండి రమేష్ ఎంపిటిసి దేవరాపల్లి శ్రీనివాసరావు ఎంపిడిఓ ఆంజనేయులు సమక్షంలో స్వచ్ఛత హి సేవాకార్యక్రమాలు పై ప్రజల కు చైతన్యం పరిజ్ఞానం కల్పిస్తూ మెయిన్ రోడ్ పై హైస్కూల్ విద్యార్థులు తో ర్యాలీ మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో శానిటేషన్ చేయాలని గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు ప్రతిరోజు పచ్చదనం పరిశు భ్రత, డ్రింకింగ్ వాటర్ క్లోరొనేషన్ మొక్కలు నాటడం శానిటేషన్ హెల్త్ క్యాంప్ లు ఆరోగ్య పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**పూసపాటిరేగ, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే పంచాయతీలో ఆహ్లాదకర వాతావరణం వాతావరణం ఏర్పడుతుందని సర్పంచు రౌతు స్వామి నాయుడు అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో ప్రజల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించి వారిచే ప్రమాణం చేయించారు. అనంతరం పంచాయతీ పరిసరాల్లో చెత్తను తొలగించడమే కాకుండా మురుగు కాలువలను కూడా పరిశుభ్రం చేశారు. చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమం పంచాయతీలో ఘనంగా అమలు చేయడం జరుగుతుందని, ప్రజలు మరింత చిత్తశుద్ధితో పరిసరాల పరిశుభ్రతకు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు జుట్టాడ పైడిరాజు, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## మేజర్ పంచాయతీలో ఎమ్మెల్యే ఘన స్వాగతం

**- స్వాగతం పలికిన ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, ఈ. ఓ, పి. ద్రాక్షాయాణి**

**నరసన్నపేట, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



శాసనసభ్యులుగా ఎన్నికై అనంతరము మొదటిసారి గ్రామపంచాయతీ కార్యాల యానికి విచ్చేసిన శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తికి మేజర్ పంచాయతీ కార్యాలయంలో ఘన స్వాగతం పలికిన ఉప సర్పంచ్ కృష్ణ బాబు, ఈవో ద్రాక్షాయిని, వార్డు సభ్యులు గొలివి రామారావు, బోయిన సతీష్, బత్తల గోపి, ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అంద జేసి, సాలువకప్పి సన్మానించి గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి ఆహ్వానించారు. అనంతరము స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న -ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,గాంధీవిగ్రహనికి పూలమాలు వేసి నివాళు లుఅర్పించి,పంచాయితీపరిసర ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో మధుసూదన రావు ,మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు ,ఊన్నా పెద్ద బాబు రాజేశ్వరి పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ ,షేక్ మదీనా ,వారణాసి రమేష్ , మహిళ సెక్రటరీ పుచ్చల కల్పన ముఖ్య నాయకులు, వీఆర్వో అప్పలనాయుడు, గ్రామ పంచాయితీ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మి పురం గ్రామంలో స్వచ్ఛతా హి సేవాకార్యక్రమాలు

**బాడంగి, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి మరియు గజరాయన వలస ఎంపీటీసీ పాలవలస గౌరు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛత హి సేవ కార్యక్రమం ను నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు జరిగే ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిరోజు పచ్చదనం పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ క్లోరొనేషన్ మొక్కలు నాటడం శానిటేషన్ హెల్త్ క్యాంప్ లు ఆరోగ్య పరిశుభ్రత ప్లాస్టిక్ నిషేధం వంటి కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఎంపిటిసి పాలవలస గౌరు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి లు గ్రామంలో మొక్కలు నాటి గ్రామంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ కార్యదర్శి యోగేష్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాలు సాధ్యం

**డాక్టర్ దిలీప్ కుమార్**

**రామభద్రపురం, సెప్టెంబర్ 17, మేజర్‌న్యూస్:**



నులిపురుగుల నివారణ తోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని స్థానిక పిహెచ్సీ వైద్యాధికారి దిలీప్ కుమార్ తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న జెడ్పీ హైస్కూల్ లో సిబ్బందితో కలిసి విద్యార్దులకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.అలాగే నాయుడు వలస స్కూల్లో సర్పంచ్ నడిమింటి లక్ష్మీ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు.ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలించవలసిన ఆవశ్యకత ఉందని జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించు కోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె సి రాజు తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య సిబ్బందితో గ్రామంలో నులిపురుగుల నిర్మూలన ఆవశ్యకతను తెలియచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్పిహెచ్ యోగిత మాట్లాడుతూ నులిపురుగుల బారిన పడకుండా తగు జాగర్తలు తీసుకోవాలని వ్యక్తి గత పరిశుభ్రతతో పాటు ఎప్పటి కప్పుడు చేతులను శుభ్రపరుచుకోవాలని సూచించారు. అందుకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు బొప్పేరవి తాన్నకృష్ణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.